ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 29.05.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు - కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

2. హోంమంత్రి అమిత్ షా గుజరాత్ పర్యటనలో భాగంగా ఈరోజు కచ్‌లోని - హరామీ నాలా, క్రీక్ ప్రాంతాలను సందర్శిస్తారు.

3. కాంగోలో ఎబోలా వ్యాధి వ్యాప్తి అత్యంత సంక్లిష్టంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ - టెడ్రోస్ అధనామ్ తెలిపారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు న్యూ చండీగఢ్‌లో జరిగే క్వాలిఫైయర్-2 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి.

-------------------------------------

**VP - VISIT**

ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

ఈ రోజు కర్ణాటకలోని బెంగళూరులో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' 45 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే ప్రపంచ స్థాయి వేడుకల్లో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. ఆ తర్వాత కర్ణాటకలోని దావణగెరెలో ఉన్న 'యూనివర్సిటీ బి.డి.టి. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్' ప్లాటినం జూబ్లీ వేడుకలకు హాజరవుతారు.

రేపు పనాజీలో జరిగే 'గోవా రాష్ట్ర అవతరణ దినోత్సవ' వేడుకల్లో పాల్గొంటారు, అలాగే గోవాలోని 'సి.ఎస్.ఐ.ఆర్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ'ని కూడా సందర్శిస్తారు. ఆదివారం రోజు ఉపరాష్ట్రపతి కర్ణాటకలోని బెల్తంగడిలో 'సిరి ఇండస్ట్రియల్ పార్క్'ను ప్రారంభిస్తారు. అలాగే 'శ్రీ క్షేత్ర ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయాన్ని' సందర్శిస్తారు. అనంతరం ఉప రాష్ట్రపతి కేరళను సందర్శించి, కొట్టాయంలో 'దీపిక మలయాళ దినపత్రిక' 140వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభిస్తారు.

**NSD**

--------------------------------

## AMIT SHAH - BHUJ VISIT

హోంమంత్రి అమిత్ షా గుజరాత్ పర్యటనలో భాగంగా ఈరోజు కచ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న హరామీ నాలా, క్రీక్ ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ పర్యటనలో ఆయన బీఎస్ఎఫ్ చేసిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, 'బోర్డర్ అవుట్‌పోస్ట్ G-7 ని ప్రారంభించి, బీఎస్ఎఫ్ జవాన్లతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత భుజ్‌లో సరిహద్దు సంబంధిత అంశాలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తారు. ఆరు నెలల వ్యవధిలో అమిత్ షా కచ్ ప్రాంతంలో పర్యటించడం ఇది రెండవసారి. గత ఏడాది నవంబర్‌లో బీఎస్ఎఫ్ జాతీయ స్థాయి ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు భుజ్‌ను సందర్శించారు.

**NSD**

--------------------------------

## AMIT SHAH - COMMITTEE

దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న కృత్రిమ జనాభా మార్పుల వెనుక ఉన్న కారణాలను కేంద్రం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ పరిశీలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. నిన్న గాంధీనగర్‌లో 340 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన అనంతరం మాట్లాడుతూ అమిత్ షా... కృత్రిమ జనాభా మార్పుల నివారణకు అవసరమైన చర్యలపై కమిటీ చర్చిస్తుందని, ఏదైనా నిర్దిష్ట చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరాన్ని పరిశీలిస్తుందని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి - జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావ్లేకర్ నేతృత్వంలోని ఈ కమిటీ, ఏడాది లోపు తన నివేదికను సమర్పిస్తుందని తెలిపారు. దేశంలోని ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, దేశం నుండి బహిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**S/B – AMIT SHAH**

సరిహద్దు కంచె నిర్మాణ పనుల కోసం 600 హెక్టార్ల భూమిని సరిహద్దు భద్రతా దళానికి అందజేసినందుకు - పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని హోంమంత్రి అభినందించారు.

**NSD**

--------------------------------

**PREZ MYANMAR - INDIA**

మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ రేపటి నుండి ఐదు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్ ను సందర్శిస్తున్నారు. యు మిన్ ఆంగ్ తో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా రానుంది. మిన్ ఆంగ్ అధ్యక్షుడి హోదాలో భారత పర్యటనకు రావడం ఇదే తొలిసారి.

న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా, మయన్మార్ అధ్యక్షుడు జూన్ 1వ తేదీన ప్రధానమంత్రి మోదీతో సమావేశం అవుతారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై వారు చర్చలు జరుపుతారు. యు మిన్ ఆంగ్ - బోధ్‌గయ, ముంబై నగరాలను కూడా సందర్శిస్తారు.

**NSD**

--------------------------------

**WHO-EBOLA**

కాంగోలో ఎబోలా వ్యాప్తి అత్యంత సంక్లిష్టంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ తెలిపారు. ఘర్షణలు, అభద్రతాభావం, ప్రజల వలసలు, ఆహార కొరత వంటి

కారణాలు ఈ వ్యాధిని అదుపు చేసే ప్రయత్నాలను మరింత క్లిష్టతరం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగో రాజధాని కిన్షాసా విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం టెడ్రోస్ విలేకరులతో మాట్లాడుతూ.... బాధితులు ఒంటరిగా లేరని, ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో వారికి మద్దతుగా WHO సిద్ధంగా ఉందని ఆయా ప్రాంతాల ప్రజలకు భరోసా ఇవ్వడానికే తాను ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. తూర్పు ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలో WHO బృందాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పని చేస్తున్నాయని, తాము అక్కడి పరిస్థితిని అంచనా వేస్తామని తెలిపారు.

కాంగో తూర్పు ప్రావిన్స్ లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తుండటంతో, ఇప్పటివరకు వెయ్యి కంటే ఎక్కువ అనుమానిత కేసులు, 238 అనుమానిత మరణాలు నమోదైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఎబోలా వ్యాప్తిని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈనెల 17న 'అంతర్జాతీయ ఆందోళనకర ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించగా, ఆ తర్వాత 'ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' దీనిని 'ఖండంతర ప్రజారోగ్య భద్రతా అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది.

**NSD**

--------------------------------

**CHAUDHARY CHARAN SINGH-TRIBUTE**

మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

చౌదరి చరణ్ సింగ్ - దార్శనికత కలిగిన నాయకుడని, రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని ఉప రాష్ట్రపతి కొనియాడారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... చరణ్ సింగ్ పూర్తి జీవితం దేశంలోని రైతులు, కార్మికులు, గ్రామాల అభ్యున్నతికే అంకితమైందని చెప్పారు.

హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ... చరణ్ సింగ్ స్వాతంత్ర్య సమరం నుండి అత్యవసర పరిస్థితి కాలం వరకు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**JAISHANKAR- UN PEACEKEEPERS**

అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతల పరిరక్షకుల దినోత్సవం సందర్భంగా **UN** శాంతిభద్రతల పరిరక్షకులకు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నివాళులర్పించారు.
ప్రపంచ శాంతి, భద్రతలను కాపాడటంలో ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతల పరిరక్షణ మిషన్ల కింద పనిచేస్తున్న ధైర్యవంతులైన మహిళలు, పురుషుల అచంచలమైన నిబద్ధతను ప్రశంసించారు. ప్రపంచంలోనే అత్యంత సవాలుతో కూడిన వాతావరణంలో కూడా వారి అంకితభావం ఒక అర్థవంతమైన మార్పును తీసుకువస్తూనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా "శాంతి కోసం పెట్టుబడి పెట్టండి" అనే సందేశాన్ని మంత్రి మరోసారి పునరుద్ఘాటించారు.

**NSD**

--------------------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు న్యూ చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగే క్వాలిఫైయర్-2 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో

గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 ఫైనల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది.

**NSD**

**------------------------------**

**IMD-MONSOON PREDICTION**

జూన్ నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కురిసే నైరుతి రుతుపవనాల సీజన్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈరోజు న్యూఢిల్లీలో 2026 రుతుపవనాల సీజన్‌కు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్..... ఈ సీజన్‌లో ఈశాన్య భారతదేశంలో వర్షపాతం సాధారణంగా ఉండే అవకాశం ఉందని, అలాగే మధ్య, దక్షిణ ద్వీపకల్పం వాయువ్య భారతదేశంలో సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఐఎండీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ... జూన్ నెలలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం - సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ తీవ్రతతో వడగాల్పులు వీచే అవకాశం ఉందని మహాపాత్ర చెప్పారు.

**NSD**

**------------------------------**

**SHUKLA MP-I 29.05.2026**

**AMIT SHAH - COMMITTEE**

Union Home Minister Amit Shah has said that the Centre's high-level committee on "artificial" demographic changes due to illegal immigration and other unnatural causes will also assess whether a law is required to tackle the issue. Mr Shah said, committee will examine the causes behind

the artificial demographic shifts that have occurred across the nation. It will deliberate on the remedial measures required, and, should the enactment of any specific legislation be necessary, he said. Home Minister was addressing a function in Gandhinagar yesterday after inaugurating and laying foundation stone of development projects worth 340 crore rupees. He said, the committee, headed by retired Supreme Court judge Justice Prakash Prabhakar Naolekar, would submit its report within a year. Home Minister said, the Centre is determined to identify and expel every ghuspaithiya or infiltrator from the country. Mr Shah criticised the Trinamool Congress government in West Bengal over infiltration from Bangladesh, and claimed the situation has changed after the assembly elections in the state. Home Minister praised West Bengal Chief Minister Suvendu Adhikari, stating that 600 hectares of land was handed over to the Border Security Force within seven days for the fencing work.

**PTI/CB/0656**

**SHUKLA :: JAIRAJ MP-I 29.05.2026**

**AMIT SHAH - BHUJ VISIT**

Union Home Minister Amit Shah will visit the strategically significant and sensitive Harami Nala and creek areas along the international border in Kutch on the second day of his Gujarat tour today. During the visit, he will review the security arrangements made by the Border Security Force and discuss border security challenges with senior officials. Home Minister will inaugurate Border Outpost G-7 and interact with BSF personnel. He will also visit the Control Room at OP Tower-1170 and undertake a boat tour of the Harami Nala region. A tree plantation programme has also been scheduled at the jetty point. Later in the day, Mr Shah will chair a high-level meeting on border-related issues at the BSF Sector Headquarters in Bhuj. This is Amit Shah’s second visit to Kutch within six months. He had earlier visited Bhuj in November last year to attend the national-level Raising Day celebrations of the BSF.

**ASHRAF ATHVANI/BHUJ/MAIL/0708 HRS.**

**SHUKLA MP-II 29-05-2026**

**WHO-EBOLA**

World Health Organization (WHO) Director-General Tedros Adhanom

Ghebreyesus has said that the Ebola outbreak in the Democratic Republic of the Congo (DRC) was very complex, with conflict, insecurity, displacement, food shortages and community mistrust complicating efforts to contain the disease. Speaking to reporters at the airport upon arriving in the DRC capital of Kinshasa, Tedros said he had come to show affected communities that they are not alone and that the WHO was there to support the response. WHO teams are already working on the ground in Bunia, the capital of the eastern Ituri province, he said, adding that he would travel there today to assess the situation.

More than 1,000 suspected cases and 238 suspected deaths have been reported as the latest outbreak continues to spread across the DR Congo's eastern provinces, according to a situation report released on Wednesday by the country's Ministry of Health. The WHO declared the outbreak a public health emergency of international concern on May 17, while the Africa Centers for Disease Control and Prevention later declared a continental public health security emergency.

**BIMAL/IANS/0734**

**SHUKLA DP-I 29-05-2026**

**CHAUDHARY CHARAN SINGH-TRIBUTE**

Vice President C P Radhakrishnan, Lok Sabha Speaker Om Birla and Union Home Minister Amit Shah paid tributes to former Prime Minister Chaudhary Charan Singh on his death anniversary today. In a social media post, the Vice President said that the former Prime Minister was a visionary leader and a tireless advocate for farmers who dedicated his life to the welfare of the agrarian community and the upliftment of rural India. He added that the unwavering commitment of Chaudhary Charan Singh to social justice, rural development, and the empowerment of peasant communities will always be remembered.

The Lok Sabha speaker underlined that the entire life of the former Prime Minister was dedicated to the upliftment of the country's farmers, laborers, and villages. He said that the nation will forever remember with gratitude his contributions to protecting the interests of farmers, social justice, and rural development

Mr Shah noted that Bharat Ratna Chaudhary Charan Singh played a pivotal role in strengthening democratic values from the freedom struggle to the Emergency period. The Home Minister said that Mr Singh presented a development model for prosperous farmers and an agriculture-based economy, giving the country a new direction.

**PRIYA/0827 HRS**

**SHUKLA DP-I 29-05-2026**

**JAISHANKAR- UN PEACEKEEPERS**

External Affairs Minister Dr S Jaishankar today paid tribute to United Nations Peacekeepers serving across the world on the International Day of UN Peacekeepers. In a social media post, Dr Jaishankar lauded the brave women and men serving under UN Peacekeeping missions for their steadfast commitment to preserving global peace and security.

He said their dedication continues to make a meaningful difference in some of the world's most challenging environments. The Minister also reiterated the message of Invest In Peace on the occasion.

**<><>ISHANI/SAKLEN/1020 HRS**

**TAPAN DP-I**
**29-05-2026**

**IMD-MONSOON PREDICTION**

India Meteorological Department (IMD) has predicted below normal rainfall over the country during the southwest monsoon season, between June and September. Briefing the media on the Second Stage Long Range Forecast for Monsoon Season 2026 in New Delhi today, secretary of the Ministry of Earth Sciences Dr. M. Ravichandran said that the southwest monsoon seasonal rainfall over the country is likely to be 90 percent of the long period on average with a model error of plus minus four percent. He informed that during the season, rainfall is most likely to be normal over northeast India and below normal over central, Southern Peninsular and North West India. He said that El Nino conditions are very likely to develop during the monsoon season.

Addressing the media, Director General of IMD, Dr Mrutyunjay

Mohapatra said that the average rainfall of the country during the month of June is most likely to be below normal. He said during the period only some parts of the country including northwest, northeast and south peninsula are expected to witness normal or above normal rainfall. He further informed that during June, above normal maximum temperatures are likely to prevail across most parts of the country. Mr Mohapatra added that during the month of June above normal heat wave conditions are expected over many parts of Uttar Pradesh, Haryana, Punjab, Bihar, Odisha, Chhattisgarh and Gujarat.

**BYTE-MRUTYUNJAY MOHAPATRA**

**PRIYA/SAKLEN/1103HRS**

**VP - VISIT**

Vice President CP Radhakrishnan will undertake a three-day visit to Karnataka, Goa and Kerala beginning today. The Vice-President will attend the global celebration marking 45 years of the Art of Living Foundation in Bengaluru, Karnataka today. Later in the day, he will attend the Platinum Jubilee celebrations of University BDT College of Engineering at Davangere, Karnataka. Tomorrow, Mr Radhakrishan will participate in the Statehood Day celebrations of Goa at Panaji and will also visit CSIR-National Institute of Oceanography, Goa. The Vice President is also scheduled to inaugurate the SIRI Industrial Park at Belthangady and visit the Sri Kshetra Dharmasthala Manjunatha Swamy Temple in Karnataka on Sunday. Later on the same day, he will visit Kerala to inaugurate the 140th Foundation Anniversary celebrations of Deepika Malayalam Daily at Kottayam.

**PREZ MYANMAR - INDIA**

The President of Myanmar U Min Aung Hlaing will be on a five day visit to India from Saturday. He is visiting India at the invitation of Prime Minister Narendra Modi. The President will be accompanied by a high-level delegation comprising several Cabinet Ministers, senior officials and business leaders. This will be the first visit of President Min Aung Hlaing to India in his current capacity.

During his visit to New Delhi, the President of Myanmar will hold discussions with Prime Minister Modi on 1st June on further strengthening the historical and civilisational ties between the two countries. As part of

the visit, President U Min Aung Hlaing will also travel to Bodh Gaya and Mumbai. The official visit of President to India is expected to further strengthen and deepen the multi-faceted relations between the two countries.

**IPL**

In IPL Cricket, Gujarat Titans (GT) and Rajasthan Royals (RR) will meet in the all-important Qualifier 2 at the Maharaja Yadavindra Singh International Cricket Stadium, New Chandigarh, this evening. The match will start at 7:30 PM. The winner will take on Royal Challengers Bengaluru in the IPL 2026 final on Sunday at Narendra Modi Stadium in Ahmedabad.

Gujarat Titans lost to defending champions Royal Challengers Bengaluru (RCB) in Qualifier 1, while Rajasthan Royals made it by defeating Sunrisers Hyderabad in Eliminator 1. Gujarat will be looking for ways to stop Rajasthan's opener Vaibhav Sooryavanshi, who had smashed a 28-ball 97 against Sunrisers Hyderabad and will be a big threat to the 2022 winners. Rajastan had dramatically made the playoffs after beating the Mumbai Indians in their final league phase match at the Wankhede.

While the RR, winner of the inaugural edition in 2008, are aiming to make it to the final, GT are determined to reclaim the championship glory, they first achieved during their debut season in 2022.